నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ఆదిలాబాద్

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | ADILABAD | పేజీలు PAGES : 12




# స్కందమాత రూపంలో అమ్మవారు

- మహారాష్ట్ర, కర్ణాటక నుంచి తరలివచ్చిన భక్తులు
- ప్రత్యేక పూజలు చేసి.. మొక్కుల చెల్లింపు..
- నేడు మూల నక్షత్ర పూజలు

బాసర : స్కందమాత రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు

2లో..



### దివ్యాంగ పింఛనుతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న..

ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయంలో దీక్షగా చదువుతూ పోటీ పరీక్షలకు సిద్ధ మవుతున్న దివ్యాంగ యువకుడు ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలంలోని అంతర్గాం గ్రామానికి చెందిన చిన్న రైతు కుటుంబీకుడు. నాన్న కొన్నేళ్ల క్రితం మృతిచెందగా అమ్మ, తమ్ముడు వ్యవసాయం చేస్తున్నారు. ప్రభుత్వం వీరి ఐదెకరాల భూమికి ఏడాదికి రూ.50 వేలు రైతుబంధు ఇస్తుండగా అవి పెట్టుబడికి సరిపోతున్నాయి. దిగంబర్ పట్టుదలతో సర్కారు బడి, కళాశాలలోనే డిగ్రీ, బీఎడ్ పూర్తి చేశాడు. నెలనెలా వస్తున్న రూ.4,016 దివ్యాంగ పింఛన్‌తో ప్రిపరేషన్ కొనసాగిస్తున్నాడు. మిత్రులతో కలిసి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో గది అద్దెకు తీసుకొని ఉదయం నుంచి రాత్రి వరకు గ్రంథాలయంలో చదువుకుంటున్నాడు. రవాణా, ఇతర ఖర్చులకు కుటుంబీకులను ఇబ్బంది పెట్టే అవసరం రావడం లేదు. ఇతను టెట్ ఉత్తీర్ణత సాధించి.. డీఎస్సీ, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నాడు.

**- అలికె దిగంబర్, అంతర్గాం, దివ్యాంగ పింఛన్‌దారు, భీంపూర్**



ఆసరా పింఛన్ రూ.5,016
దివ్యాంగులకు రూ.6,000

# పింఛన్.. పెంచెన్!

- వృద్ధులు, కార్మికులు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల హర్షాతిరేకాలు

## బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో 'ఆసరా' పెంపుపై ఆనందం

**ఆసరా పింఛన్లు** అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయి. వృద్ధాప్యంతోపాటు ఇతర కారణాలతో బాధపడుతున్న అభాగ్యులకు ప్రభుత్వం చేయూత అందిస్తున్నది. ఇప్పటికే వృద్ధులు, ఒంటరి మహిళలు, బీడీ, కల్లుగీత వంటి కార్మికులకు నెలకు రూ.2,016 ఇస్తుండగా.. బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి సంవత్సరం రూ.3,016 ఇచ్చి, రానున్న ఐదేళ్లలో యేడాదికి రూ.500 పెంచుకుంటూ రూ.5,016 చేస్తామని కేసీఆర్ ప్రకటించారు. అదేవిధంగా దివ్యాంగులకు కూడా రూ.4,016 పింఛన్ ఇస్తుండగా.. రానున్న ఐదేండ్లలో రూ.6 వేలు చేస్తామని బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోలో పేర్కొన్నారు. దీంతో మాపై మరోసారి కేసీఆర్ ప్రేమను చాటారని, వారు తీసుకున్న నిర్ణయం మా జీవితాల్లో భరోసా నింపిందని వృద్ధులు, దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వని వారు తెలంగాణలో ఎలా ఇస్తారని, వారిని నమ్మమని పేర్కొంటున్నారు.

**- మంచిర్యాల, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ ప్రతినిధి)**

..మధ్యపేజీలో



మామడ : మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న మహిళలు

# పర్యటిస్తూ.. పలకరిస్తూ..

8లో..

## పల్లెల్లో బీఆర్‌ఎస్ ప్రచారజోరు



దస్తురాబాద్ : మాట్లాడుతున్న ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్

- విస్తృతంగా పర్యటిస్తున్న అభ్యర్థులు ఐకేరెడ్డి, జోగు రామన్న, విఠల్‌రెడ్డి, జాన్సన్ నాయక్
- సాధించిన ప్రగతి, మ్యానిఫెస్టో గురించి వివరిస్తూ ముందుకు..
- అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్న ప్రజలు
- పలు పార్టీల నుంచి భారీగా చేరికలు

**బీఆర్‌ఎస్ అభ్యర్థులు** అలుపెరుగకుండా ప్రచార జోరు కొనసాగిస్తున్నారు. పల్లెల్లో పర్యటిస్తూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఈ పదేళ్లలో కేసీఆర్ సర్కారు చేపట్టిన ప్రగతిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్థులు అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, జోగు రామన్న, విఠల్‌రెడ్డి, అనిల్ జాదవ్ జాన్సన్ నాయక్ గురువారం విస్తృతంగా ప్రచారం చేయగా, ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. ఆప్యాయంగా పలకరిస్తూ.. మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ ముందుకుసాగారు. పలు పార్టీల నుంచి కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్‌ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.





ఆదిలాబాద్ రూరల్ : తంతోలిలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలు, ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న జోగు రామన్న



కంట్రోల్ రూంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది

2లో..

- ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు

# 1950 ఓటరు వివరాలు, ప్రలోభాలపై ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నంబర్

***అసెంబ్లీ ఎన్నికలు*** *పకడ్బందీగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూంను ఏర్పాటు చేసింది. ప్రజలు తమ ఓటు హక్కుని వినియోగించుకునేందుకు అవసరమైన వివరాలు తెలుసుకునే అవకాశం కల్పించింది. కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నంబరు 1950ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతోపాటు అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే ఫిర్యాదులు కూడా స్వీకరించనున్నది. కంట్రోల్ రూంలో సిబ్బంది 24 గంటలు విధులు నిర్వహిస్తారు. ఎన్నికలు ముగిసేంత వరకు కంట్రోల్ రూం ఓటర్లకు అందుబాటులో ఉంటోంది.*

**- ఆదిలాబాద్, అక్టోబర్ 19(నమస్తే తెలంగాణ)**